కడప జిల్లా ఎస్‌పిని కలిసిన 'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప జిల్లా ఎస్‌పిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్ధార్థ కౌశల్‌ను రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రం వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, హస్తవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, పాలగిరి మల్లిఖార్జున్‌రెడ్డి, బ్యాంక్ శివారెడ్డి, గజ్జల శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కడప జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడా

వెంటాడుతున్న వర్షాభావం

- బీళ్లుగా మారుతున్న వ్యవసాయ పొలాలు
- అప్రకటిత విద్యుత్ కోతలు.. లోఓల్టేజీ సమస్య
- ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రజలు

ప్రజాశక్తి - రామసముద్రం

మదనపల్లి నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో నిన్నటిదాకా పదిహేను రోజులు కిందట రైతులకు నేనున్నానని పలకరించిన వర్షం ఇప్పుడు ముఖం చాటేసింది. ఇదే సమయంలో కరెంట్ కోతలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వరి పంటలు పండించలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి కాలంలో రావాల్సిన కరెంట్ కష్టాలు రైతులకు ఇప్పుడే వచ్చేసాయి. సరఫరా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. గతంలో వర్షాభావం ఇప్పుడు.. విద్యుత్ కోతలు కారణంగా పంటలు ఎండుముఖం పడుతున్నాయి.

అప్రకటిత కోతలు.. ఓల్టేజీ సమస్య..

నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే సమయంలో కరెంట్ కోతలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు కోతలపై విద్యుత్ శాఖ అధికారులను అడిగినా సమాధానం రావడం లేదు. ఇటీవల కరెంట్ కోతలు మరీ దారుణంగా ఉంటున్నాయి. ప్రతి రోజూ ప్రజలు రైతులు ఆందోళనలు చేస్తున్నారు. సర్కారు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా కావడం లేదని అధికారులు చెబుతున్నారు. లోడ్ రిలీఫ్ పేరుతో కోతలు అమలు చేస్తున్నారు. పంటలు కాపాడుకునేందుకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పంటలు పూర్తిగా ఎండిపోకుండా అతికష్టమ్మీద

వర్షాలు లేకపోవడంతో బీళ్లుగా మారిన వ్యవసాయ పొలాలు

కాపాడుకుంటున్నారు. మరికొన్ని చోట్ల వదిలిపెడుతున్నారు.

వర్షాలు లేవు. ఎండలు మండిపోతున్నాయి. కళ్లెదుటే పంటలు ఎండిపోతున్నాయి. వేలాది రూపాయల పెట్టుబడి మట్టిపాలవుతోంది. బోరు బావుల ద్వారా పంటలు కాపాడుకుందామా అంటే కరెంట్ కోతలు. వ్యవసాయానికి తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా.. చాలా ప్రాంతాల్లో అనధికారిక కోతలు విధిస్తున్నారు. దీనికి తోడు లోఓల్టేజీ సమస్య. అప్రకటిత విద్యుత్ కోతలతో గ్రామాలలో రాత్రి పూట అంధకారం నెలకొనగా పంటలు ఎండిపోతున్నాయి. పైర్లు కళ్లముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటలకు పగటిపూట విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అప్రకటిత విద్యుత్ కోతలపై పలుచోట్ల రైతులు పంటపొలాలు పశువుల మేతగా వదిలేస్తున్నారు.

గంటల కొద్దీ కోతలు

కొద్దిరోజులుగా మదనపల్లి నియోజకవర్గంలోని చాలా గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ఎలాంటి ముందస్తు ప్రకటనలు లేకుండానే విద్యుత్ కోతలను అమలు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కొన్ని గ్రామాల్లో నాలుగు గంటలు, మరికొన్ని గ్రామాల్లో ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నారు. ఇదంతా పగలు, రాత్రి అనే తేడా లేకుండా మొదలవుతోంది. ఒక సమయం అంటూ లేకుండా కోతలు విధించడంతో రైతులు రగిలిపోతున్నారు. వరుణుడు ముఖం చాటేయడంతో నిండు కుండాలా ఉన్న చెరువులు సగానికి పైగా భూమిలోకి ఇంకిపోయాయి. వరి నారుమళ్లు అధికం కావడంతో రైతులు నీటిని తోడేయడంతో చిన్న చిన్న కుంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదులను దాదాపుగా పరిశీలన పూర్తి చేశామని కలెక్టర్ గిరీష రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. మంగళవారం ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి 2024 ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి రీ వెరిఫికేషన్ ఆఫ్ ఎలెక్టోర్స్, ఫామ్ 6, 7, 8 డిస్పోజల్స్, హౌస్ టు హౌస్ సర్వే, డూప్లికేట్, సిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న డోర్ నెంబర్స్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, చీఫ్ ఎలెక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి 40,358 ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ఫిర్యాదులన్నింటికీ సంబంధించి 90 శాతం మేర పరిశీలన పూర్తి చేశామని వివరించారు. రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదుల్లో డెత్ కేసులు 18,936, శాశ్వతంగా షిఫ్ట్ అయిన ఓటర్లు 3,799 ఉన్నట్లు తెలిపారు. వీటన్నిటిని ఇంటింటి సర్వేలో భాగంగా క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. తొలగింపులకు సంబంధించి పరిశీలన పూర్తి అయిందన్నారు. ఆయా క్లైమ్లకు సంబంధించి ఫామ్ లను సేకరించి ఈఆర్‌ఓ నెట్ ఆన్ లైన్ నందు అప్లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. జంక్ క్యారెక్టర్స్ 3700 ఇఆర్‌ఒ నెట్‌లో అప్లోడ్ చేశామన్నారు. ఫామ్ 6లో 15శాతం, ఫామ్ 7లో 17 శాతం, ఫామ్ 8లో 6.3 శాతం పెండింగ్ ఉందని వీటిని కూడా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజకీయ పార్టీలతో ఈ నెల 20న జిల్లా స్థాయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

సమావేశం ఏర్పాటు చేశామని ఆరోజు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 22న తుది జాబితాను ఎలక్షన్ కమిషన్‌కు పంపడం జరుగుతుందని వివరించారు. ఎపిక్ కార్డుల జనరేషన్ మరియు పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ అక్టోబర్ 17 నాటికి ఓటర్ జాబితా కరెక్షన్స్ అన్నిటిని పూర్తి చేసి పబ్లిష్ చేయాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో అందిన ఫిర్యాదులపై ఇంటింటి వారీగా పక్కగా పరిశీలన పూర్తి చేసి అందిన అన్ని ఫామ్ లను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. తప్పులు లేని స్వఛమైన ఓటర్ జాబితాకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఒ రంగస్వామి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో నూతనంగా మంజూరైన రోడ్లకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కుందేళ్ల వారిపల్లి, పుల్లేటిచెరువుపల్లి గ్రామాలకు రూ.4.07 కోట్లతో నూతనంగా రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామాలకు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో నూతన రోడ్లు మంజూరు అయ్యాయన్నారు. సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే పాలనను ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత, నాయకులు నీళ్లభాస్కర్, కేశవరెడ్డి, సురేష్‌రెడ్డి, రమేష్, సుధాకర్, లక్ష్మినారాయణరెడ్డి, వెంకట్రమణ, కిరణ్ కుమార్, షాహెద్, చలపతి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పురుషోత్తమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పొలిటికల్ సైన్స్-1, కంప్యూటర్ అప్లికేషన్/కంప్యూటర్ సైన్స్-1, స్టాటిస్టిక్స్-1 పోస్టులు ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులతో తక్కువ కాకుండా పాసై ఉండాలని, నెట్, సెట్, స్లెట్, పిహెచ్‌డి కలిగి ఉండి బోధనలో అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 25వ తేదీ ముఖాముఖి సమావేశానికి హాజరు కావాలని తెలియజేశారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని టిడిపి నాయకులు స్పష్టం చేశారు. పట్టణంలోని అన్నమయ్య సర్కిల్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, నాయకులు యశ్వి రాజ్, చాణిక్య తేజ్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ఆరవ రోజుకి చేరుకున్నాయి. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, పట్టణ అధ్యక్షులు భవానీ ప్రసాద్, ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం పాల్గొన్నారు. **అంబేద్కర్ విగ్రహానికి వినతి :** జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రామదాసు చౌదరి, టిడిపి యువ నాయకులు జునైద్ అక్బరీ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండు కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ ఏమాత్రం ఆధారాలు లేకుండా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం బాధకరమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాన్ని పక్కన పెట్టి తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, పురం నగేష్, అర్జున, మోహనకృష్ణ, రెడ్డెమ్మ పాల్గొన్నారు. **పోస్ట్ కార్డులతో నిరసన :** మీ వెంటే మేము అంటూ టిడిపి రాజంపేట పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు రాజమండ్రి జైలుకు పోస్ట్ కార్డులు పంపారు. కురబలకోట మండలం పిచ్చలవారిపల్లిలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి మీ వెంటే మేము అంటూ అధినేతకు అండగా 1500 పోస్ట్ కార్డులను పంపించారు. కార్యక్రమంలో ఆయుబ్ బాషా, మోహన్‌రెడ్డి, ఇస్మాయిల్, చిన్నప్పరెడ్డి, మల్లయ్య, భద్ర, సయ్యద్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అక్రమం, అన్యాయమని టిడిపి అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు అన్నారు. ఏడవ రోజుకు రిలే నిరాహార దీక్షలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబుపై అక్రమ కేసు లు బనాయించడం పనికిమాలిన చర్య అని పేర్కొన్నారు. సిఐడి అధికారుల తీరును ప్రజలు స్వచ్ఛందంగా గమనించడం జరుగు తుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఏకమై అవినీతి అరాచక ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నె సుబ్బనరసయ్య నాయుడు, బాపనయ్య నాయుడు, ఇడి మడకల కుమార్, మంద శ్రీనివాసులు, కొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ఎర్ర' సంపదకు కౌంట్‌డౌన్

మోడువారిన ఎర్రచందనం అడవులు
భారీగా ఎల్లలు దాటిన సరుకు
బీట్ రిపోర్ట్స్ గాలికి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

ఎర్రచందనం అడవులు కౌంట్ డౌన్ అయ్యాయి. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలతో పాటు నెల్లూరు, కర్నూలు జిల్లాలో కూడా కొంత మేరకు విస్తరించిన ఎర్రచందనం అడవులు స్మగ్లర్ల గొడ్డలి పోటుకు అంతరించి పోయేదిశకు చేరుకున్నాయి. శేషాచలం పాలకొండలు, లంకమల, నల్లమల అడవుల్లో ఉన్న ఎర్ర అడవులు కనుమరుగవుతున్నాయి. దాదాపు ఇప్పటికే 80 శాతం నాణ్యమైన సంపద స్మగ్లర్ల గొడ్డలి పోటుకు గురై ఎల్లలు దాటిందని చెప్పుకోవచ్చు. అటవీ శాఖకు చెందిన కొందరు సీనియర్ అధికారులే ఎర్రచందనం అడవులు మాయమవుతున్నాయని, ఇప్పుడు క్వాలిటీ కలిగిన ఎర్రచందనం చెట్లు కనిపించడం గగనంగా మారిందని మాట్లాడుకోవడం చూస్తే భవిష్యత్తులో పూర్తిగా కనుమలు అవుతాయా అన్న ఆందోళన తప్పడం లేదు.నరికేసిన మొదుల్ల నుంచి మళ్లీ చిగుళ్లు వచ్చి చెట్లు అయితే తప్ప మరో రెండు, మూడు దశాబ్దాలు నాణ్యమైన ఎర్రచందనం గగనమనే వాదన వినిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో టన్ను రెండు కోట్ల రూపాయల కాసులు కురిపించే ఎర్రచందనం కనుమరుగు కావడం రాయలసీమ, నెల్లూరు వాసుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది

1.90 లక్షల ఎకరాల్లో ఎర్రచందనం

రాయలసీమ జిల్లాల్లో ఐదు లక్షల ఎకరాల్లో అడవులు విస్తరించి ఉంటే ఇందులో ఉమ్మడి కడప జిల్లాలో 2.70 లక్షల ఎకరాలు అడవులు ఉన్నాయి. ఇందులో 1.90 లక్షల ఎకరాల్లో అత్యంత విలువైన ఎర్రచందనం అడవులు విస్తరించాయి. ఉమ్మడి జిల్లాలోని శేషాచలము, పాలకొండ, లంకమల తో పాటు కొంత భాగం నల్లమల ఫారెస్ట్ లో కూడా ఎర్రచందనం విస్తరించి ఉంది. ప్రపంచంలో ఎక్కడ కూడా దొరకని ఈ ఎర్రచందనం ఈ ప్రాంతానికి మాత్రమే ప్రత్యేకం ఎర్ర అడవులను టార్గెట్ చేసి స్మగ్లర్లు పంజా విసిరారు. రెండు మూడు దశాబ్దాలుగా దొరికిన కాడికి నరికి తరలించారు. ఇప్పుడు చెట్లు అంతరించే దశకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది.

యథేచ్ఛగా ఎల్లలు దాటిన దుంగలు

2011-12 నుంచి 201516 వరకు యథేచ్ఛగా ఎర్ర దుంగలు ఎల్లలు దాటాయని అటవీశాఖ అధికారుల రికార్డులు చెబుతున్నట్లు సమాచారం. అప్పట్లో 10 సార్లు స్మగ్లర్లు అడవుల నుండి ఎర్ర దుంగలను దాటిస్తే ఒకటి రెండుసార్లు మాత్రమే పట్టుకోవడం జరుగుతూ వచ్చింది. అప్పట్లో అధికారుల కళ్లుకప్పి వీటిని తరలించడం జరిగిందా? కొన్నిచోట్ల వీరు చూసి, చూడనట్లు వ్యవహరించారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా తమిళ స్మగ్లర్లు,

కూలీలు,వారికి ఈ ప్రాంతం నుంచి సహకరించే వారు ఎర్రచందనం అడవులు నరికి తరలించడంతో ఇప్పుడు ఎర్రచందనం చెట్లను వెతుక్కునే పరిస్థితి దాపురించిందని చెప్పవచ్చు

బీట్ రిపోర్ట్స్ గాలికి?

అటవీశాఖ సర్క్యులర్ నెంబర్ 1395 ప్రకారం ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి ఆయా బీట్ల పరిధిలో ఒత్తిడిని బట్టి తనిఖీలు చేసి ఎన్ని చెట్లు ఉన్నాయి. ఏ ఏ రకం చెట్లు ఉన్నాయి. వాటిలో ఎన్ని నరికేశారు, ఇప్పుడు ఎన్ని చెట్లు ఉన్నాయి. ఇలా లెక్క కట్టాల్సిన అవసరం ఉంది. ఈ ప్రకారం బీట్ రిపోర్టు తయారు చేస్తూ వచ్చి ఉంటే ఎర్రచందనం చెట్లు ఎన్ని ఉన్నాయి, ఎన్ని నరికేశారు అనే వివరాలు ఎప్పటికప్పుడు అటవీ అధికారులకు అందుబాటులో ఉండేవి. అయితే ఆ సర్క్యులర్ నిబంధనలే గాలికి వదిలేసినట్లు చెప్పుకుంటున్నారు. అసలు ఎర్రచందనం సంపద ఈ మేరకు ఉంది, ఎంత మేరకు అంతరించింది అనే సరైన లెక్కలు అటవీశాఖ దగ్గర లేనట్టు సమాచారం.

చెట్లు లేకే తగ్గిన తాకిడి

ఇటీవల ఎర్రచందనం స్మగ్లింగ్ పెద్దగా కనిపించడం లేదు. అటు పోలీసు, అటవీ శాఖ అధికారులు ఎర్రచందనం రక్షణ కోసం చేపడుతున్న చర్యల్లో భాగంగా స్మగ్లర్లపై నిఘా ఉంచినా పెద్దగా పట్టుఉపడడంలేదు. నామమాత్రంగా కేసులు నమోదవుతున్నాయి. ఎర్రచందనం స్మగ్లర్లు తగ్గడం కానీ, స్మగ్లింగ్ లేకుండా అరికట్టామని అనుకోవడం సరి కాదననే భావన వ్యక్తమవుతోంది ఎర్ర అడవులు తగ్గిపోయాయని నాణ్యమైన చెట్లు లేకపోవడం వలన స్మగ్లర్లు తగ్గారని వాదన వినిపిస్తోంది. గతంలో పోలీసులు, అటవీ శాఖ అధికారులు నిఘా పెడితే స్మగ్లర్లు మరోవైపు నుంచి అడవుల్లో దూరేవారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకపోవడానికి కారణం అడవుల్లో సరుకు లేకపోవడమేనని చెప్పుకొస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారిస్వాతే మోడీ వారిన మొద్దుల నుండి చిగురించే ఎర్రచందనం మొక్కలను కాపాడుకోవచ్చు.

ఎరువుల దాకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

- రూ.3.20 లక్షల విలువైన ఎరువులు సీజ్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం కురబలకోట మండలంలోని అంగళ్లులో ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.3.20 లక్షలకు పైగా విలువ చేసే ఎరువులను సీజ్ చేసి శ్రీ మహాలక్ష్మి, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కేసులు నమోదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ ఈదురుబాషా కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కురబలకోట మండలం, అంగళ్లు ఎంబిటి రోడ్డులో ఉంటున్న శ్రీమహాలక్ష్మి, శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాపుల్లో జిల్లా రీజనల్ విజిలెన్స్ అధికారులు దాడులు చేపట్టారు. ఈ దాడులు అడిషినల్ ఎస్‌పి షేక్ మాసూమ్ బాష ఆదేశాల మేరకు చేపట్టి షాపులను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్స్, స్థాకు పరిశీలించారు. ఎరువుల విక్రయాలు, నిల్వల రికార్డులు సరిగా లేని కారణంగా రూ.3.20 లక్షల ఎరువులు సీజ్ చేసి శ్రీ మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఆఫ్ యజమానితోపాటు శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ స్టాప్ యజమానిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - వేంపల్లె

మృతి చెందిన విద్యార్థి గంగారామ్

ఆర్‌జెయుకెటి పరిధి లోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో మంగళవారం కడప జిల్లా లింగాల మండలానికి చెందిన గంగా రామ్(20)అనే విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నారు. లింగాల మండలంలోని తేర్నంపల్లెకు చెందిన గంగాధర్, నారాయణమ్మ కుమారుడు గంగారామ్, గౌరి శంకర్ అనే ఇరువురు కుమారులు ఉన్నారు. గంగాధర్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ ఇద్దరూ పిల్లలను చదివించుకొంటున్నాడు. పదవ తరగతిలో మంచి మార్కులను గంగారామ్ సాధించడంతో ట్రిపుల్‌ఐటిలో 2019-20 విద్యా సంవ త్సరంలో సీటు వచ్చింది. ప్రస్తుతం సివిల్ విభాగంలో (ఇ-3) మూడవ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్న గంగారామ్‌కు గ్రౌండ్ ఫ్లోర్ 101 గదిని కేటాయించారు. చదువులో చురుకుగా ఉన్న విద్యార్థి గంగరామ్ ఎవరూ లేని సమయంలో గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. గదికి తలుపులు వేసి ఉండడంతో తోటి విద్యార్థులు తలుపులు కొట్టినా, పిలిచినా గంగారామ్ నుండి స్పందన రాకపోవడంతో తోటి విద్యార్థులు ట్రిపుల్‌ఐటి అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన అధికారులు, సిబ్బంది విద్యార్థి గది వద్దకు వెళ్లి తలుపులను పగుల కొట్టి లోపలికి వెళ్లగా ఫ్యాన్‌కు గంగారామ్ ఉరి వేసుకొని ఉన్న విషయం బయట పడింది. విద్యార్థి తల్లిదండ్రులైన గంగాధర్, నారాయణమ్మలకు సమాచారం ఇచ్చారు. రోజూ ఇంటికి ఫోన్ చేసి మాట్లాడేవాడని బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతి చెందిన గంగరామ్ మృతదేహాన్ని ట్రిపుల్‌ఐటి క్యాపస్ నుండి వేంపల్లె ఆసుపత్రికి ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి, ఒఎస్‌డి గంగిరెడ్డి, సిబ్బంది తరలించారు. సిఐ గోవిందరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని గంగారామ్ ఆత్మహత్యపై విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.



వర్క్‌షాప్ నిర్వహిస్తున్న సుల్తానా

'మిట్స్'లో హాండ్స్ ఆన్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో హాండ్స్ ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ అఫ్రిన్ సుల్తానా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవర్ బి ఐ టూల్ ప్రస్తుతం బిజినెస్ రంగంలో ఉన్నత స్థానం కొనసాగుతోందని, విద్యార్థులు దీని గురుంచి తెలుసుకోవడం వారి కెరీర్‌కు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. సంస్థ యొక్క డేటాలో ఉన్న అంతర్దృష్టులను కనుగొనడానికి మైక్రోసాఫ్ట్ వారి పవర్ బి ఐ ఉపయోగించబడుతుందని తెలిపారు. పవర్ బిఐ విభిన్న డేటా సెట్‌లను కనెక్ట్ చేయడంలో, డేటాను డేటా మోడల్‌గా మార్చడం, డేటా యొక్క విజువల్స్ అందించడానికి, వాటి ఛార్జులు, గ్రాఫ్‌లను రూపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్ద కంపెనీలలో డేటాను పొందుపరచడంలో ఈ పవర్ బి ఐ టూల్ చాలా ఉపయోగ పడుతుందని, దేనిపై ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, కో-ఆర్డినేటర్స్ ఆనంద్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ద్రోణాచార్య అకాడమీకి పతకాల పంట

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప నగరంలోని ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో కడప జిల్లా కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా చైర్మన్ రవిశంకర్‌రాజు, వైస్ చైర్మన్ బి.సునీల్, ఉపాధ్యక్షులు దామోదర్ రాజు, పర్యవేక్షకులు కొన్నిపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కడప, అన్నమయ్య జిల్లాల తేక్వాండో పోటీలలో జిఎంసిలోని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు పతకాల పంట పండించారని మాస్టర్ బి.సునీల్ పేర్కొన్నారు. 20 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొనగా 20 మంది పతకాలు సాధించినట్లు తెలిపారు. ఇందులో 8 మందికి స్వర్ణం, 8 మందికి రజతం, నలుగురికి కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. గెలుపొందిన వారు ఈ నెల 24వ తేదీన రైల్వేకోడూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం జిఎంసిలోని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమీ ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ చంద్రశేఖర్, నాగరాజ, గంగారాం, తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

అవార్డులు పొందిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు గురు స్పందన అవార్డులు

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులకు స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు గురు స్పందన అవార్డులతో సత్కరించారు. అనంతపురం లోని కెఎస్‌ఎస్ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపాధ్యాయులను శాలువా, మొమెంటో, ధ్రువ పత్రం ఇచ్చి సత్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి అధికారిగా పనిచేస్తున్న పసుపుల రాజశేఖర్, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీకాంతి, కెజిబివి ఆంగ్లఉపాధ్యాయులు హేమలత ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు ఆత్మహత్యల నివారణ వంటి వివిధ సామాజిక సమస్యలపై విద్యార్థులలో, ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ఈ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ సంస్థ నుండి అవార్డు రావడంతో తమకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సామ్యూల్‌రెడ్డి, అనంతపురం జెఎన్‌టియు ప్రిన్సిపల్ ఎస్‌వి.సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగరత్నమ్మ పాల్గొన్నారు.

మంత్రి 'ధర్మాన' వ్యాఖ్యలు సరికావు

ప్రజాశక్తి-కలికిరి

ఉపాధ్యాయులపై మంత్రి ధర్మాన వ్యాఖ్యలు సరికావని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశాడు. అహర్నిశలు విద్యార్థుల మేలును కాంక్షించి పనిచేస్తున్నారని, ప్రభుత్వమే సెమిస్టర్ విధానం ప్రవేశ పెట్టి ఎక్కువ సిలబస్‌తో పుస్తకాలు సంఖ్యను పెంచి, వివిధ రకాల పనులు అప్పగించి, పదుల సంఖ్యలో యాప్ లను సృష్టించి, మధ్యలో శిక్షణలను, సర్వేలను కల్పిస్తూ తీవ్ర అంతరాయాలు కల్గిస్తూ, ఉపాధ్యాయులకు పై తీవ్రమైన భారం మోపుతూ విద్యార్థులకు నష్టం చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు కు ప్రతీనెలా జీతాలు ఆలస్యం చేస్తూ, పిఎఫ్ వెబ్‌సైట్ సైతం మూసివేసి తన ఖాతాలో ఉన్న మొత్తాన్నికూడా చూసుకునే వీలులేకుండా చేశారన్నారు. ఏదేమైనా గురువులుగా సమాజానికి మార్గదర్శకులుగా, వృత్తిపట్ల అంకిత భావనతో పనిచేస్తూనే వ్యూహాత్మక వ్యతిరేక ప్రచారాలను అధిగమిస్తామని కుమార్‌యాదవ్ వ్యాఖ్యానించారు.

22న 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో ఈనెల 22న జగనన్నకు చెబుదాం ప్రత్యేక కార్యక్రమాన్ని కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా అధికారులు ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, జడ్‌పిటిసి, ఎంపిపి, ప్రజా ప్రతి నిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి, సమస్యకు తగిన ధ్రువపత్రాలను పొందు పరచి వినతి పత్రం రూపంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులందరూ అందుబాటులో ఉంటారని, జిల్లా అధికారులు సమస్యలను పరిశీలించి, వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు జగనన్నకు చెప్పుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నించాలన్నారు. మండల ప్రజలందరూ తమ సమస్యలను పరిష్కరించు కోవడానికి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి గ్రామంలో మంగళవారం నాడు వినాయక చవితి సందర్భంగా నారాయణరాజు భార్య పద్మావతమ్మ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం చవితి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వెంకటరమణ, సమ్మెట మధు, సుదర్శన్ రాజు, పవన్ కుమార్‌రాజు, అశోక్ రెడ్డి, శివ, ఎద్దుల మోహన్ మూర్తి, జనార్ధన, లక్ష్మీనారాయణ రెడ్డి, రామరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య రక్ష ఆయుష్మాన్‌భవ

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న ఆయుష్మాన్ భవ పథకం గ్రామీణ నిరుపేదలకు ఆరోగ్య రక్షగా నిలుస్తుందని మెడికల్ ఆఫీసర్ షబానా ఫాతిమా తెలిపారు. మంగళవారం పిహెచ్‌సి ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యం మేలా జరిగింది. ఆయుష్మాన్ భవ పథకం గురించి వివరించారు. ప్రత్యేక వైద్య నిపుణులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఖరీదైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణులు, ప్రసవ సమస్యలు చిన్నపిల్లల సమస్యలు ముక్కు, చెవి సంబంధించిన సమస్యలు చికిత్సలు తదితర అంశాలపై వివరించారు. ప్రత్యేక డాక్టర్లతో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేట్ వైద్యంతో వైద్య చికిత్సలో ఉచితంగా అందిస్తామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే వారు నిర్లక్ష్యం వహించకుండా ఆస్పత్రిలో చూపించుకొని వైద్యసేవలు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని రకాల వ్యాధులకు అనుభవం ఉన్న వైద్యులచే ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకటరామయ్య, విమల దేవకృప, సుమలత తేజస్విని, విక్రాంత్‌రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాలకు నోడల్ ఆఫీసర్ల నియామకం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణ పరిధిలోని వార్డు సచివాలయాలకు నోడల్ ఆపీసర్లను నియమించినట్లు నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నోడల్ ఆఫీసర్లు ఆయా సచివాలయాల పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, రికార్డుల పరిశీలన, రిజిస్ట్రేషన్లు, టాక్సుల వసూలు, సర్వేలను తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు. వీరు సచివాలయం సెక్రెటరీలతో కలిసి విధులను నిర్వహిస్తారన్నారు. తాకటంవారిపల్లి సచివాలయం నోడల్ ఆఫీసరుగా బి.రమాదేవి(జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్), పాశంవీధి సచివాలయానికి ఎన్.కిరణ్‌కుమార్ (జూనియర్‌అసిస్టెంట్), బిసి కాలనీ సచివాలయానికి కె.శ్రీనివాసులు(జూనియర్‌అసిస్టెంట్), సింహంవీధి సచివాలయానికి బి.చిన్న రెడ్డెమ్మ(టిబిపిఒ), నందిశెట్టివీధి సచివాలయానికి ఎం.సందీప్ రెడ్డి (డబ్ల్యూపిఆర్‌ఎస్)లను మోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

సలహా మండలి సభ్యులుగా వెంకటరమణ

ప్రజాశక్తి-చిట్వేలి

కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా మల్లిశెట్టి వెంకట రమణను నియమిస్తూ లేబర్ కమిషన్ ముఖ్య కార్యదర్శి హరిజవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన మలిశెట్టి వెంకటరమణ పాదయాత్రలో వైఎస్ జగన్ వెంట ఉండి ప్రస్తుతం వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎంపికకు తోడ్పాటు అందించిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు, పుల్లంపేట ఎంపిపి ముద్దాబాబుల్‌రెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసరెడ్డి సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి సహకారం మరవలేనిదన్నారు. ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు మెంబర్గా మలిశెట్టి వెంకటరమణ ఎంపిక చేయడంపై నియోజకవర్గ వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు : 'గడికోట'

ప్రజాశక్తి-గాలివీడు

కులం, మత భేదం పార్టీలు చూడకుండా అర్హత కలిగిన వారికి పింఛన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన నూతన పెన్షన్ల పపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సిఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. వారికిచ్చే వృద్ధాప్య పింఛన్ల మొత్తాన్ని ఇచ్చిన మాట ప్రకారం పెంచుతూ ఇళ్ల వద్దే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. వైసిపి పేదల పక్ష పార్టీ అని అన్నారు. ఏ ఒక్క పెన్షన్ తొలగించ కుండా కొత్త పెన్షన్లను మంజూరు చేసి పేదల పక్షపాతి అని నిరూపించారన్నారు. జనవరి నుంచి రూ.3 వేలు పెన్షన్ చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చని పోతే కానీ మరోకరికి పేన్షన్ ఇచ్చేవారుకాదన్నారు. వైఎస్‌ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరికీ పేన్షన్లు మంజూరు చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి రూ.250 పెంచుతూ పోతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేసమయంలో రాష్ట్రంలో 40 లక్షల పెన్షన్లకు రూ.400 కోట్లు మాత్రమే అందించేవారని, సీఎం జగన్ ఇప్పుడు 68 లక్షల మందికి పెన్షన్లను ఇస్తున్నారని, నెలకు రూ.1900కోట్లు పెన్షన్లు రూపంలో అందిస్తున్నారని పేర్కొన్నారు. ఏడాదికి పెన్షన్ల రూపంలో 24 వేల కోట్లను, నాలుగేళ్ళలో సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు పెడుతున్న ప్రభుత్వం తమదేనన్నారు. వచ్చేయేడాది జనవరికి రూ.3 వేలు పెన్షన్ అందివ్వబోతున్నామన్నారు. గాలివీడు మండలంలో ఒకటిన్నర సంవత్సరంలో వెలిగల్లు ప్రాజెక్ట్‌ను పూర్తి చేయించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్‌కు దక్కుతుందన్నారు. మండల కేంద్రమైన గాలివీడులో నాలుగు వరుసల రహదారిని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు ,అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత, రైతుభరోసా పథకాలు ప్రవేశ పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో నగదును జమ చేస్తున్నారన్నారు. ఎంపిపి పద్మావతమ్మ మాట్లాడుతూ సిఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్ణయుగంలా వైసిపి పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శేఖర్‌నాయక్. మాజీ మార్కెట్‌యార్డు కమిటి ఉపాధ్యక్షులు నాగభుషణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి2 గాలిశ్రీనివాలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమమే సిఎం లక్ష్యం : 'కొరముట్ల'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలంలోని అనంతరాజుపేట-1 గ్రామ పంచాయతీలోని ఇందిరానగర్‌లో పర్యటించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కారం చూపించారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజ రెడ్డి, తహశీల్దార్ రామ్మోహన్, ఎంపిడిఒ జాషువా, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, జడ్‌పిటిసి పి.రత్నమ్మ, సందీప్‌రెడ్డి, ఎంపిటిసి మల్లికార్జున, పట్టణకన్వీనర్ రమేష్, రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, రామచంద్రయ్య, బజ్జి,సిద్దయ్య, అంజి, సుబ్రహ్మణ్యం, సచివాలయ అధికారులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు : ఎమ్మెల్యే

సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

పల్లెబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహణ కార్యక్రమం పై గ్రామాల వారి సమీక్ష నిర్వహించారు. పల్లెబాటలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పై అధికారులు తదితరాలు ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ఎక్కడ విమర్శలు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ సమీక్షలో ఎంపిటిఒ సురేంద్రనాథ్, హౌసింగ్ డిఇ శ్రీహరిరావ్, ఆర్డబ్ల్యుఎస్ డి శ్రీహరి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మదరస నిర్మాణంపై విచారిస్తున్న డిఎస్‌పి మహబూబ్‌బాషా

మదరస నిర్మాణంపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని గుట్టపాలెం గ్రామ వాడవాండ్లపల్లి సమీపంలో కలికిరికి చెందిన సయ్యద్ జాఫర్ ఎలాంటి అనుమతులు లేకుండా మదరస నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తుండడంతో గమనించిన స్థానికులు గతంలో తహశీల్దార్ భాగ్యలతకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో విచారించిన రెవెన్యూ సిబ్బంది నిర్మాణాలు నిలిపివేయాలని జాఫర్‌ను ఆదేశించారు. ఉన్నతాధికారుల నుంచి అందిన ఆదేశాల మేరకు మంగళవారం రాయచోటి డిఎస్‌పి మహబూబ్‌బాషా గుట్టపాలెం గ్రామానికి చేరుకొని మదరసా నిర్మాణదారుడు, స్థానిక సర్పంచ్ రెడ్డివారి వెంకట్ రెడ్డి, స్థానిక గ్రామస్తులను విచారించారు. విచారణ అనంతరం అక్కడ మదరస నిర్మాణం చేపట్టకూడదని జాఫర్‌కు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇక్కడ నిర్మాణాలు చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కె.రహీముల్లా, కలికిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని హసనాపురం పంచాయతీ కొండవాండ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్న పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను రిటైర్డ్ లెక్చరర్, టిడిపి సీనియర్ నాయకుడు కోవూరు ఈశ్వర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో పదవ తరగతి ప్రథమ ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమ తులను అందిస్తున్నామన్నారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రోత్సాహక బహుమతులనురూ రూ.15వేలు విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. మొదటి బహుమతి అశ్విని రూ.5వేలు, రెండో బహుమతి వంశీ రూ.3 వేలు, మూడో బహుమతి సల్మా రూ.2 వేలు రూపాయలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, టిడిపి నాయకుడు వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరామరాజు, యూనాస్, ప్రవీణ్, వెంకటరమణ, యూసుఫ్, సలీం, శివశంకర్, శివప్రసాద్‌నాయుడు, స్వరూపరాణి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ధరణికుమార్, విజయ భాస్కర్

మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న గురువారం ఉదయం 10 గంటలకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారని ఆస్పత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ధరణికుమార్, ఆస్పత్రి అభివృద్ధి మండలి వైస్ చైర్మన్ విజయభాస్కర్‌లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అందక రోడ్డు ప్రమాద ఘటనల్లో మృతి చెందిన వారు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని అన్నారు. రక్తం కొరత వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారందరికీ రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. రక్తదానం చేసే ప్రతి ఒక్కరికీ కొత్త రక్త కణాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. మీరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని చెప్పారు.18ఏళ్లు నిండిన యువత రక్తాన్ని ఇవ్వచ్చని తెలిపారు. మండల ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, విశ్రాంత ఎంఇఒ సెల్వరాజు, వైసిపి మైనార్టీ నాయకులు మహ్మద్‌రఫీ, సాదుల్లా, వైద్యులు నవాజ్, నిస్సార్‌అహ్మద్, జీవన్, భరత్ క్లర్క్ రెడ్డి కృష్ణ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణే మా ధ్యేయం

ప్రజాశక్తి-పీలేరు

ఎస్‌సివర్గీకరణ ధ్యేయంగా అంతిమ యుద్ధానికి అందరూ సిద్ధం కావాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ తెలిపారు.షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధనకై మహా జననేత మంద కృష్ణ మాది ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరాహారదీక్ష శిబిరాలను నిర్వహిస్తున్నారు. తమ అధినేత ఆదేశాల మేరకు రాయలసీమ జిల్లాలో ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు నాగరాజు మాదిగ పరిశీలిస్తున్నఆరు. సోమవారం ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు తహశీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శించారు. జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇన్‌ఛార్జి కెఎన్‌రాజు మాదిగ, అధికార ప్రతినిధి జిల్లా అధికార ప్రతినిధి రవీంద్రమాదిగ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్ల మెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేందుకు బిజెపితో తాడోపేడో తేల్చుకు నేందుకు అంతిమ యుద్ధానికి ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి శ్రేణులు సంసిద్ధంగా ఉంటూ, అధినేత పిలుపు మేరకు ఏ కార్యక్రమానికైనా ముందు ఉండాలని సూచించారు. జిల్లాలో కొత్త నాయకత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బాగున్నాయన్నారు. దీక్షలను మరింత ఉధృతంగా చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నది మన ప్రధాన డిమాండ్ అని, కేంద్ర ప్రభుత్వానికి మన ఆవేదన తెలియాలన్నా, మాదిగ, మాదిగ ఉపకులాలకు సరైన న్యాయం జరగాలన్నా మనం చేసే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి మనం క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలపడాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముల్లంగి గురవయ్య, గండికోట హుసేనయ్య, సిరిపురి వెంకటరమణ, ఎంఆర్పిఎస్, ఎం.ఎస్.పి నాయకులు చరణ్, రాజేష్, ప్రసాద్, మల్లికార్జున, నాగరాజ, నరేష్, సుబ్బయ్య, రెడ్డి, మహేష్, చిన్న, రాము, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి క్లైమ్స్, అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టం 2024 ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఆర్‌డిఒలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అన్ని ఫామ్స్ పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బిఎల్‌వోలు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రజల అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో ముఖ్యంగా ఒకే రకమైన రెండు ఫోటోలు, నకిలీ ఓటర్లను పక్కాగా తొలగించాలని, ఈ విషయంలో ఆర్‌డిఒలు, తహశీల్దార్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్లమ్స్, అబ్జెక్షన్స్ కు సంబంధించి జీరో పెండెన్సీ ఉండేలా చూడాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీస్ లేకుండా బూత్ స్థాయి అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, రాయచోటి తహశీల్దార్, ప్రేమంత్ కుమార్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బైక్ అదుపుతప్పి యువకుడి దుర్మరణం

- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- బి కొత్తకోట

మృతి చెందిన పవన్

బైక్ అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ రవీంద్రబాబు తెలిపిన వివరాల మేరకు.. ములకల చెరువు మండలం, దాదంవారిపల్లికి చెందిన పవన్(28) తన స్నేహి తుడి లక్ష్మీపతితో కలిసి మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో సొంత పనిని మిత్తం బి.కొత్తకోటకు వస్తుండగా నాగన్నకోట సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయినట్లు తెలిపారు. ఈ ప్రమా దంలో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడని, తీవ్రంగా గాయపడిన లక్ష్మీపతిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ప్రమాదం జ గిందని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తామాన్నారు.

ఆటో ఢీకొని మరొకరు..

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అరుణ్ (ఫైల్ ఫొటో)

ఆటో ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడి మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణం సిటిఎం రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు చెందిన దంపతులు రమణ, ధనమ్మల కొడుకు అరుణ్(23) అదే ప్రాంతానికి చెందిన స్నేహితుడు అఖిల్(23)తో కలిసి సొంత పనిమీద బైకులో ఆర్‌టిసి బస్టాండ్‌కు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని సిటిఎం రోడ్డులో ఆటో బైకును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన అరుణ్ అక్కడి కక్కడే దుర్మరణం చెందినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరో యువకుడు అఖిల్‌ను స్థానికులు 108 వాహనంలో చికిత్సల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికితరలించినట్లు చెప్పారు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి శవపరీక్ష నిమిత్తం మార్చురీలో ఉంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ఆటో పచ్చరంగు ఉండడంతో నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌ఛార్జి సిఐ మహబూబ్‌బాషా తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని తురకపల్లి వద్ద మంగళవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. ఘటనకు సంబంధించి ఎస్ఐ రామాంజనేయులు వివరాల మేరకు.. పెద్దమండ్యం మండలం, దళితవాడకు చెందిన నాగలక్ష్మి, నగేష్ బైకులో సొంతపనిపై తురకపల్లెకు బయల్దేరారని తెలిపారు. స్కూటర్ మార్గమధ్యలో తురకపల్లె మలుపు వద్దకు రాగానే, మదనపల్లె నుంచి పెద్దమండ్యం వెళుతున్న జేసిం బైకు ఎదురెదురుగా ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో వెంటనే వారు బాధితులను మదనపల్లెకు తరలించినట్లు చెప్పారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు వారిలో నాగలక్ష్మి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. గాయపడిన నగేష్, జెసిమ్‌లు మదనపల్లిలోనే వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఘటనపై పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

- రూ.1.30 లక్షల నగదు, వంద గ్రాములకు పైగా బంగారం అపహరణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

బీరువాను ధ్వంసం చేసిన దుండగులు

మదనపల్లి-తిరుపతి జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఓ ఇంట్లో పట్టపగలే చోరీ జరగడంతో పట్టణ ప్రజలు ఉల్లిక్కిపడ్డారు. నిత్యం రద్దీగా తిరిగే జనం, వాహనాల రాకపోకలు ఉన్న ప్రాంతంలోనే పట్టపగలు చోరి జరిగితే, రాత్రి సమయంలో ఇంకేం జరుగుతాయో అని తీవ్ర భయాందోళనకు గురవు తున్నారు. పోలీసుల వివరాల మేరకు.. వాల్మీకిపురం పట్టణం తిరుపతి రోడ్డు (మదనపల్లి-తిరుపతి) జాతీయ రహదారి పక్కన ఉన్న ఇంట్లో రాజగోపాల్ అనే వ్యక్తి నివాసముంటున్నారని తెలిపారు. ఇతనికి సొంతంగా నర్సరీ ఉండడంతో పగలు స్థానిక తరిగొండ రోడ్డులోని నర్సరీలో కుటుంబంతో కలసి పనులు చేసుకుంటుం టాడని తెలిపారు. పగటి పూట ఇంట్లో ఎవ్వరూ ఉండరని గమనించిన దుండగులు ఇంటి వెనుకవైపు ఉన్న గేటులో నుంచి ప్రవేశించి, ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి చోరికి పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న రూ.1.30వేలు నగదు, వంద గ్రాములకుపైగా బంగారంను అపహరించుకు పోయాయరని, మధ్యాహ్నం ఇంటికి వచ్చిన రాజగోపాల్ ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. ఎస్ఐ క్రిష్ణమూర్తి సంఘటనాస్థలానికి చేరుకొని, దొంగతనంకు గల కారణాలను అడిగి తెలుసుకొని, కేసు నమోదు చేసి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేపట్టినట్లు తెలిపారు. పట్టపగలే దొంగతనాలు జరుగుతుండడంతో పగలు, రాత్రి సమ యాల్లో పోలీసులు గస్తీ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-పీలేరు

అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అటవీశాఖ నిఘా విభాగం ఎఫ్‌ఆర్‌ఎన్ వెంకటరమణ తెలిపారు. డిఎఫ్ఒఎ శివకుమార్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పీలేరు-చిత్తూరు రహదారిలోని పాటూరు సమీపంలో వాహనాల తనిఖీ చేశామన్నారు. పీలేరు వైపు నుంచి వేగంగా వచ్చిన టాటా ఇండికా విస్తా కారును ఆపగా సమ దుస్తుల్లో ఉన్న తమను గుర్తించిన ఆ కారు డ్రైవర్ మరింత వేగంగా ముందుకు దూసుకు వెళ్ళాడని చెప్పారు. తాము అప్రమత్తమై ఆ వాహనాన్ని వెంబడించినట్లు తెలిపారు. డ్రైవర్ తేనెపల్లి టోల్ ప్లాజా సమీపంలోని మామిడి తోటలోకి కారును మళ్లించి, డ్రైవరుతో సహా అందులోని వ్యక్తులు బయటకు దూకి పరారయ్యారన్నారు. నిందితులు వదిలి వెళ్ళిన కారును పరిశీలించగా అందులో 144 కేజీల బరువు గల 5 ఎర్రచందనం దుంగలు గుర్తించామని అన్నారు. వాహనంతో సహా ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ.7 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎఫ్‌బిఒకె. ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్లు చరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న కారు, దుంగలతో అటవీ శాఖ సిబ్బంది